# రైళ్లలో గంజాయి..



గంజాయి ముఠాను పట్టుకున్న నాంపల్లి రైల్వే పోలీసులు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 16: రైలులో గంజాయి తరలిస్తున్న ఓ ముఠాను నాంపల్లి రైల్వే పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఆర్పీఎఫ్ సీఐ జె. ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. విశాఖపట్నం నుంచి నగరం మీదుగా మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రమణమ్మ(50), గోవింద్(38)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా 26.684 కేజీల గంజాయి బయటపడింది. పట్టుబడిన గంజాయి విలువ రూ. 6.50 లక్షలు ఉంటుంది. నిందితులను అరెస్టు చేసి, గంజాయి సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో సిబ్బంది మురళి, కోటేశ్వరరావు, అశోక్, దుర్గారావు, రంగరావు తదితరులు పాల్గొన్నారు.




# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

## 164 కిలోల గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ): ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సౌత్- వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుంచి 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ ఆదివారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో వెల్లడించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన దరావత్ రవి రైతు. మహారాష్ట్రలో అతడిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇటీవల ఒడిశాలోని ముంచంపుట్ వెళ్లాడు. అక్కడ గంజాయి పండించే గోవింద్ అనే రైతును సంప్రదించి, అతడి వద్ద 100 కిలోల గంజాయి కొనుగోలుచేసి, 32 ప్యాకెట్లలో ప్యాక్ చేయించాడు. స్నేహితులైన మహారాష్ట్రకు చెందిన సయ్యద్ బహదూర్, ఆనంద రాంజీకదమ్ సహకారంతో కారులో లోడ్ చేసి హైదరాబాద్‌కు బయలు దేరారు. విశ్వసనీయ సమాచారంతో హైదరాబాద్‌లోని పారామౌంట్ కాలనీలో ఈ కారును ఆపి పోలీసులు తనిఖీ చేశారు. కారులో గంజాయి పట్టుబడటంతో ముగ్గురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తదుపరి విచారణను హుమాయున్‌నగర్ పోలీసులకు అప్పగించారు.




### ఇద్దరు పాత నేరస్తులు..

ఆసిఫ్‌నగర్‌కు చెందిన షేక్ పర్వేజ్ డ్రగ్స్ స్మగ్లింగ్ కేసుల్లో హైదరాబాద్, రాజమండ్రి జైలుకు వెళ్లివచ్చాడు. ఈ క్రమంలోనే రాజమండ్రి జైల్లో ఏపీ రావులపాలెం నివాసి, గంజాయి పండించే స్మగ్లర్ దీపక్ పరిచయమయ్యాడు. జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత పర్వేజ్, ఏపీలో ఉన్న దీపక్‌ను సంప్రదించి, ఆర్టీసీ బస్సుల్లో గంజాయి రవాణా చేస్తున్నారు. అతడి స్నేహితుడైన అబ్దుల్ రవూఫ్‌తో కలిసి ఏపీ నుంచి గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నారు. గంజాయి వెళ్లే వాహనానికి ఒక కారు, ద్విచక్రవాహనం పైలెట్‌గా వెళ్తుంది. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారంతో షేక్ పర్వేజ్, అబ్దుల్‌రవూఫ్‌ను భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 64 కిలోల గంజాయి, రెండు కార్లు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకొని, తదుపరి విచారణ నిమిత్తం భవానీనగర్ పోలీసులకు అప్పగించారు.

## గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్టు

అబిడ్స్, జూన్ 16: అక్రమంగా గంజాయి నిల్వ చేసి విక్రయిస్తున్న ఇంటిని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. ఆ ఇంట్లో నుంచి 8.26 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. లోయర్ ధూల్‌పేట్ శివలాల్‌నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి, విక్రయిస్తున్నట్టు అందిన సమాచారంతో హైదరాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శిరీష నేతృత్వంలో ఎక్సైజ్ పోలీసులు ఆ నివాసంలో తనిఖీలు చేపట్టారు. అక్కడ పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనంలో 8.26 కిలోల గంజాయిని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దుర్గేశ్‌సింగ్, అతడి తల్లి అనురాధపై కేసులు నమోదు చేశారు. అనురాధను అదుపులోకి తీసుకోగా, దుర్గేశ్ సింగ్ పరారీలో ఉన్నాడు. తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ కేసును ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు మధుబాబు, గోపాల్ దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో.. చిన్నారులకు తీవ్ర గాయాలు

మణికొండ, జూన్ 16: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. అల్కాపూర్ రోడ్డులో ఇద్దరు చిన్నారులు సైకిల్ తొక్కుకుంటూ వస్తున్నారు. ఇదే సమయంలో ఓ ఆటో ట్రాలీ అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న చిన్నారుల సైకిల్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు చిన్నారులు రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతున్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# చేతబడి నెపంతో మహిళపై దాడి

## రావిర్యాలలో ఘటన, పలువురిపై కేసు నమోదు

షాద్‌నగర్, జూన్ 16 : చేతబడి చేస్తుందనే అనుమానంతో ఓ మహిళను కొందరు చితకబాదారు. ఈ ఘటన చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. పద్మమ్మది రావిర్యాల గ్రామం. ఆమె కొన్ని రోజులుగా గ్రామస్తులకు చేతబడి చేస్తున్నదని అనుమానం పెంచుకున్న కొందరు మహిళలు ఆదివారం చెట్టుకు కట్టేసి, కొట్టి గాయపర్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు వైద్యం కోసం వికారాబాద్ జిల్లా, పరిగిలోని ఓ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామాన్ని సందర్శించి, దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. చేతబడి నెపంతో దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# వెంబడించి దొంగిలించారు

## వృద్ధురాలి నుంచి బంగారాన్ని తస్కరించిన మహిళలు

షాద్‌నగర్, జూన్ 16 : ఓ వృద్ధురాలిని వెంబడించి ఆమె సంచిలో ఉన్న బంగారాన్ని ఇద్దరు మహిళలు తస్కరించారు. ఈ ఘటన ఆదివారం షాద్‌నగర్ పట్టణంలో జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మండలంలోని సురారం గ్రామానికి చెందిన భారతమ్మ తన మనవరాలి కోసం తులం బంగారం తీసుకొని తన సంచిలో పెట్టుకొని షాద్‌నగర్ పట్టణానికి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన ఇద్దరు మహిళలు ఆమెను వెంబడించారు. అయితే, పట్టణంలోని మహాదేవ్ లేడీస్ కార్నర్‌లో భారతమ్మ ఇతర వస్తువులను కొనేందుకు వెళ్లగా.. ఇదే అదునుగా భావించిన ఆ మహిళలు ఆమె సంచిలో ఉన్న తులం బంగారాన్ని తస్కరించి పారిపోయారు. లబోదిబోమంటూ షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేశారు. కాగా, చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్న మహిళల దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.

# నిమ్స్ అక్రమ పార్కింగ్‌కు అనుమతినివ్వలేదు

## ప్రహరీ నిర్మించాల్సిన బాధ్యత ఆర్ అండ్ బీ శాఖదే

## సెక్టార్ 4లో సీజ్ వాహనాలను తొలగించాలని కోరాం

ఖైరతాబాద్, జూన్ 16 : నిమ్స్‌లో అక్రమ పార్కింగ్ విషయంలో ఎలాంటి అనుమతినివ్వలేదని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప పేర్కొన్నారు. నిమ్స్ విస్తరణలో భాగంగా సెక్టార్ 2, సెక్టార్ 4లో చదును చేసిన స్థలంలో నిర్మాణ పనులు ప్రారంభం కాగానే పార్కింగ్ చేసిన అంబులెన్సులను తీసివేస్తామని యజమానులు అంగీకరించారన్నారు. చదును చేసిన స్థలంలో ప్రహరీ నిర్మించే బాధ్యతను ప్రభుత్వం ఆర్ అండ్ బీకి అప్పగించిందన్నారు. సెక్టార్ 4లో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేశారని, వాటిని తొలగించాలని, పీఎస్‌ను కూడా తరలించాలంటూ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేశామన్నారు. అక్రమ పార్కింగ్‌లు చేయకుండా ఇప్పటికే ముగ్గురు సెక్యూరిటీ గార్డులను గస్తీ కోసం నియమించామని పేర్కొన్నారు.

# హయత్‌నగర్‌లో గంజాయి పట్టివేత

## ముగ్గురు నిందితులు అరెస్టు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లను చూపిస్తున్న పోలీసులు

హయత్‌నగర్, జూన్ 16 : ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిల్వ ఉంచిన 5.07 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసుల కథనం ప్రకారం.. ఖైరతాబాద్‌కు చెందిన ఆర్.తిరుపతి (26) డ్రైవర్. శ్రీకాకుళంకు చెందిన ఆర్.సాయికిరణ్(24), తిరుపతికి చెందిన సి.గణేశ్ వీర మురళీ(22) విద్యార్థులు. వీరందరూ కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో ఏపీకి చెందిన సాయి కిరణ్, గణేశ్ వీరమురళీ వైజాగ్‌లోని అరకు ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి.. హయత్‌నగర్, షిర్డీసాయినగర్ కాలనీలో ఆర్.తిరుపతికి సరఫరా చేశారు. పక్కా సమాచారం మేరకు ఎస్టీఎఫ్, హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 5.07 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎస్టీఎఫ్ సీఐ శ్రీధర్, ఎస్ఐ జ్యోతి, హయత్‌నగర్ ఎక్సైజ్ సీఐ ధన్వంత్‌రెడ్డి, ఎస్ఐ సరళ, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి చాక్లెట్ల విక్రేత అరెస్ట్



గంజాయి చాక్లెట్ల విక్రేతను అరెస్ట్ చేసిన శేరిలింగంపల్లి ఎక్సైజ్ శాఖ పోలీసులు

మాదాపూర్, జూన్ 16: గంజాయి చాక్లెట్ల విక్రేతను ఆదివారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ కథనం ప్రకారం.. శేరిలింగంపల్లిలోని నెహ్రూనగర్‌కు చెందిన బియాస్ గుప్తా (46) ఉత్తరప్రదేశ్ నుంచి గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి, వాటిని తెలిసిన వారికి విక్రయిస్తున్నాడు. శనివారం సాయంత్రం హఫీజ్‌పేటలోని వసంత్‌సిటీ వద్ద ఓ వ్యక్తికి గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్న విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతడి వద్ద 320 గంజాయి చాక్లెట్లు, 8 గంజా మిక్స్‌డ్ చాక్లెట్లు, చార్మినార్ గోల్డ్ మునక్కా ప్యాకెట్లు 1.65 కేజీలతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

# సిటీలో బెల్ట్ షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ దాడి

## ఏడుగురి అరెస్ట్.. 96 లీటర్ల మద్యం స్వాధీనం

సిటీబ్యూరో, జూన్ 16 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో బెల్ట్ షాప్‌లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి ఏడుగుర్ని అరెస్ట్ చేశారు. 242 బాటిళ్లలో ఉన్న 96.5 లీటర్ల మద్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. కుల్సుంపురా, ఛత్రినాక, ముషీరాబాద్, కాచిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని దుకాణాలపై దాడులు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిపెరుమాళ్ కథనం ప్రకారం.. కార్వాన్‌కు చెందిన వినీత్ సింగ్, అలియాబాద్, పూల్‌బాగ్‌కు చెందిన కురది సచిన్, దుర్గం చంద్రశేఖర్, ఎ. రవికుమార్, వారసిగూడకు చెందిన రత్నాల రాజారావు తదితరులను అరెస్ట్ చేశారు. లైసెన్స్ మద్యం దుకాణాల నుంచి మద్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు వాటిని విక్రయిస్తూ అక్రమ పద్ధతిలో డబ్బు సంపాదిస్తున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బెల్ట్‌షాప్‌లపై దాడులు నిర్వహించారు. నిందితులపై ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

# డబ్బులు ఇప్పించలేదని ఎస్ఎఫ్ఏపై దాడి

హిమాయత్‌నగర్, జూన్ 16: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించినందుకు తనకు డబ్బులు ఇప్పించలేదనే అక్కసుతో ఎస్ఎఫ్ఏపై కామాటి దాడి చేశాడు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. లాలాగూడలో నివాసి ఎం.శ్రీనివాస్ జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్-16 హిమాయత్‌నగర్ డివిజన్‌లో ఎస్ఎఫ్ఏగా పనిచేస్తున్నాడు. అతడి గ్రూప్‌లో జె. శివప్రసాద్ కామాటి వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఎల్ఓగా శివప్రసాద్ పనిచేయగా.. ఎన్నికల అధికారులు అతడికి డబ్బులు ఇవ్వలేదు. ఎస్ఎఫ్ఏగా ఉన్న శ్రీనివాస్ అధికారులతో మాట్లాడి.. తనకు డబ్బులు ఇప్పించలేదని కోపంతో ఆదివారం అతడితో గొడవపడి వాహనం తాళంతో తల వెనుక భాగంలో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో శ్రీనివాస్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. తనపై అకారణంగా దాడి చేసిన శివప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని బాధితుడు శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన బాధితుడు ఎస్ఎఫ్ఏ శ్రీనివాస్

# నృత్య ప్రదర్శనల పేరిట మోసం

వెంగళరావునగర్, జూన్ 16: నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తామని నమ్మించి వారి నుంచి డబ్బు దండుకుని మోసం చేసిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. వనస్థలిపురంలోని ఎస్.కె.ఎన్.కళాక్షేత్రం తరపున జూన్ 24న హైదరాబాద్‌లో, 25న చిదంబరంలో, 26న కుంభకోణంలో, 27న అరుణాచలంలో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని నమ్మించారు. నటరాజ స్వామి ఆలయంలో నృత్యం చేయడానికి ఆసక్తి చూపిన ఒక్కో నాట్యకారిణి నుంచి రూ. 23 వేలు చొప్పున్న 9 మంది కళాకారిణుల నుంచి డబ్బు వసూలు చేశారు. ఆ తర్వాత.. ప్రదర్శనలు కొన్ని కారణాల వల్ల జరగడం లేదని చెప్పారు. డబ్బు తిరిగి ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్నారని, ప్రదర్శనలు ఏర్పాటు చేయకుండా, తిరిగి డబ్బు చెల్లించకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



ఆదివారం ఎన్టీఆర్ క్రీడా మైదానంలో కనిపించిన నిర్మాణ వ్యర్థాలు, చెత్తకుప్పలు


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

### WATER PROOFING

★ సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

★ Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

### PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

### HOME TUITIONS

★ Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

### PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

### GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

### GOLD RELEASE

★ మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

### SAT/GRE/HOME TUITION

★ SAT / GRE / IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535. NT-333702

### FINANCE SERVICES

★ ప్రైవేట్ ఫైనాన్స్/No CIBIL లేకున్నా/ఇంటిపై/అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌పై/విల్లాపై/ఓపెన్ ప్లాట్స్‌పై HMDA/DTCP/GPA/ హైదరాబాద్ 60 కిలోమీటర్ల లోపల మాత్రమే. సెల్: 6301632574. NT-333889

### CHITS

★ కపిల్ చిట్స్ (Since 44 Years) లో 10, 15, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

### TOURS & TRAVELS

★ మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

### OLD AGE HOME



★ ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

★ వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

### PLOT FOR SALE



★ కీసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే॥క॥ ఫుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053. NT-334239

★ ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★ 101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★ FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★ వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★ VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

### HOUSE FOR SALE



★ Mettuguda, Near Metro Station, Indp. House 130 yds., G+1, G Flr.- 3BHK, 1st Flr.; 1BHK-2, W/F Rent: 28K (PM), Price: 1.12 Cr. (Neg). Ph: 9603512555, 9182278050. NT-334145

★ Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★ వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

### SPACE FOR RENT

★ Commercial & Residential Space for Rent in Saroornagar, Near Shiva Ganga Theatre Independent House 4BHK 4400 Sft. Ground and First Floor with Parking and at Malakpet Near PVR Theatre 2BHK at 3rd and 4th Floor. Cell: 9949470931, 9393314263. NT-01907

### WANTED




★ ఘట్‌కేసర్ సమీపాన ఉన్న ఇంజినీరింగ్ కాలేజీకి సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, బాత్‌రూం క్లీనర్లు, స్వీపర్లు, హౌస్‌కీపింగ్ (స్త్రీ/పురుషులు) కావలెను. Contact: 9849079995. NT-333719

★ రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

★ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

### WANTED TEACHERS

★ CRPF Public School: Wanted Boys Hostel Warden-01, Hostel Supervisor-01 & Occupational Therapist-01 for CWSN Wing, For CRPF Public School. Interviews on: 20-06-2024 (Thursday) @ 09-30 AM. Interested Candidates Walk-in-Interview along with Original Documents at CRPF Public School, GC CRPF, Jawahar Nagar, Secunderabad. NT-2148

### CHANGE OF NAME

★ I, Ratan Kumar, S/o. Omprakash Sharma, R/o. H.No. 18-4-143/A/52/1, Kalvagadda, Shamshergunj, Charminar, Hyderabad, T.S. My SSC Certificate my Father name is mentioned as OMPRAKASH. OMPRAKASH SHARMA and OMPRAKASH both names is belongs to one and same person. My Father correct name as OMPRAKASH SHARMA as per Aadhar card NT-333890

★ I, Rohith Vignesh Anbazhagan S/o. Anbalagan R/o A0303, Smondo, Smondo Road, Gachibowli, Hyderabad, Cyberabad-Rangareddy, Telangana-500032 have changed my name to Rohith Vignesh Anbalagan. NT-35563

★ I, Ananthula Varshitha W/o Ananthula Venkat Reddy H NO. 12-262 Road No-2, P and T Colony Medipally Village and Mandal Medchal-Malkajgiri Dist, Telangana - 500098, Changed My name after My marriage from Gurram Prabhavathi to Ananthula Varshitha. NT-334241

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205



## sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002. కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.

శాఖ కార్యాలయం: ఫ్లాట్ నెం. 101/1, మొదటి అంతస్తు, ఆక్స్‌ఫర్డ్ ప్లాజా, సరోజిని దేవిరోడ్, సికింద్రాబాద్- 500003 టెలి: 040 27806002.

### డిమాండ్ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

| క్ర. సం. | ఋణగ్రహీత & సహ-ఋణగ్రహీత పేరు & చిరునామా | ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.) | సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | శ్రీ జి. నవీన్‌కుమార్ (ఋణగ్రహీత), ఫ్లాట్ నం. 301, మూడవ అంతస్తు, సుమిత్ర ఎన్‌క్లేవ్, శిరిడినగర్, Se No. 10, Nmdc కాలనీ, మల్కాజ్‌గిరి, బౌద్ధనగర్, సికింద్రాబాద్- 500047 | ఫైల్ నెం. 60009984 బకాయి మొత్తం (06.06.2024 నాటికి) రూ. 9,89,953/- (తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు. | రంగారెడ్డి జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఉప్పర్‌గూడ, NMDC కాలనీ వద్ద గల సర్వే నం. 591లో ప్లాట్ నం. 89పై, ఆవరణ నం. 45-254/1/1 పై నిర్మించబడిన 231.00 చ.గజాలలో, 35.00 చ.గజాలు లేదా 29.96 చ.మీటర్లు భూమి అవిభాజ్య వాటాతో, ఏర్పాటు చేసిన కార్ పార్కింగ్‌లో కేటాయించిన కార్ పార్కింగ్ ప్లేస్‌లో 100 చ.అడుగులతో సహా, 1300 చ.అ. సూపర్ బిల్టప్ ఏరియా కలిగిన, "సుమిత్ర ఎన్‌క్లేవ్"గా పేరొందిన బిల్డింగ్‌లో, మున్సిపల్ నం. 45-254/1/1/S-01 పై మూడవ అంతస్తులో నం. 301 కలిగిన నివాస యూనిట్ యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, మెట్లు & ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: రోడ్ 30'-0" వెడల్పు, దక్షిణం: ప్లాట్ నం. 88, తూర్పు: ప్లాట్ నం. 90, పడమర: డ్రెయిన్ 6'-0" వెడల్పు, టైటిల్ డీడ్ నం. 2959/2011లో మరింత వివరంగా మరియు విపులముగా పేర్కొనబడింది. |

తేది: 06.06.2024

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.